ప్రజాశక్తి
మంగళవారం 26 సెప్టెంబర్ 2023 5
అనంతపురం

స్పందన అర్జీలకు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను పకడ్బందీగా పరిశీలన చేసి నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రీదేవి, ఆర్డీవో మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఆన్సెట్ సిఇఓ కేశవ నాయుడుతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలకు పరిష్కారం చూపించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత తగ్గరాదన్నారు. నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడీవోలు వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రీవెన్స్ బియాండ్ ఎస్ఎల్ఎలోకి రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ ప్రశాంత్ కుమార్, డిఆర్డిఎ పీడీ నరసింహారెడ్డి, డీపీవో ప్రభాకర్ రావు, ఇన్‌ఛార్జి డిఇఓ నాగరాజుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మార్కులెన్నో..?

◆ నేతల ప్రోగ్రెస్ రిపోర్టు ◆ ఎమ్మెల్యేలతో నేడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సమీక్ష

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఎవరికెన్ని మార్కులొచ్చాయోనన్న గుబులు జిల్లా నేతల్లో నెలకొంది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నేడు ఎమ్మెల్యేలతో సమీక్షా సమావేశాన్ని అమరావతిలో ఏర్పాటు చేశారు. ఇక్కడ నియోజకవర్గాల వారీగా సమీక్ష నిర్వహించనున్నట్టు సమాచారం. ఇప్పటికే నేతలు తరలివెళ్లారు. ఈ సమావేశంలో ప్రొగ్రెస్ రిపోర్టులపైనా చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. అయితే ఎవరికెన్ని మార్కులొచ్చాయన్నది గుబులు నేతల్లో నెలకొంది. కొంత మంది ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్రమైన అసంతృప్తులున్నట్టు తెలుస్తోంది. అవినీతి ఆరోపణలు సైతం ఉన్నాయి. ఈ సమాచారం నిఘా వర్గాలు, సర్వే బృందాల ద్వారా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వద్ద ఉన్నట్టు సమాచారం. ఎక్కువ ఆరోపణలున్న వారిని ఇది వరకే ఆయన కొన్ని హెచ్చరికలు చేసినట్టు తెలుస్తోంది. అయినా నేతల్లో మార్పు లేదన్న ఆరోపణలున్నాయి. తమకు మరోమారు అవకాశం వస్తుందో రాదోనన్న ఉద్దేశంతో ఉన్నంతలో చక్కబెట్టుకునే పనిలో ఉన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు కార్యక్రమాన్ని సైతం కొంత మంది నాయకులు మొక్కుబడిగానే ముగించారు. ఇప్పటికీ ఇంకా పూర్తి చేయని వారున్నారు. వీటన్నింటి ఆధారంగానే నేతల పనితీరుపై ప్రొగ్రెగ్ రిపోర్టులు తయారీ చేసినట్టు తెలుస్తోంది. వీటి గురించి నేడు జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి ప్రస్తావించే అవకాశామున్నట్టు పార్టీ వర్గాల్లోనూ చర్చ నడుస్తోంది. ప్రొగ్రెసు రిపోర్టు సరిగా లేని వారిపై రాబోయే రోజుల్లో వేటు పడే అవకాశాలున్నట్టు కూడా తెలుస్తోంది. ఇప్పటికే కొంత మందికి వచ్చే ఎన్నికల్లో అవకాశం లేదన్న సంకేతాలను పార్టీ అధిష్టానం నుంచి ఇచ్చియున్నారు. ఈ సమావేశంలో దీనిపై మరింత స్పష్టతనిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లాలో వైసిపి బలీయంగానే ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 14 అసెంబ్లి నియోజకవర్గాలకుగానూ 12 వాటిల్లో గెలుపొందింది. ఉరవకొండ, హిందూపురం మాత్రమే ఓటమి చెందింది. రెండు పార్లమెంటు స్థానాల్లోనూ వైసిపినే విజయం సాధించింది. ఇవే ఫలితాలు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ రాబట్టేందుకు ఆ పార్టీ పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది. అనంతపురం జిల్లాలోనూ అత్యధిక స్థానాల్లో ఇప్పుడున్న నేతలను మారుస్తారన్న ప్రచారమూ సాగుతోంది. కొన్ని చోట్ల ఇప్పటికే కొత్తవారు తెరపైకి వస్తున్నారు. ఇక ఎన్నికల సమయానికి ఎటువంటి మార్పులు జరగనున్నాయన్నది ఆ పార్టీల చర్చ నడుస్తోంది. తమకు తప్పకుండా సీటు ఉంటుందన్న ధీమాను ఏ ఒక్క నేతా వ్యక్తం చేసే పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎటువంటి మార్పులు తీసుకొస్తారోనన్ని గుబులు చెందుతున్నారు. నేడు జరిగే సమీక్ష సమావేశంలో వచ్చే ప్రొగ్రెస్ రిపోర్టుతో మరింత స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీన్ని బట్టి తమ భవిష్యత్ రాబోయే రోజుల్లో ఏ రకంగా ఉండబోతోందన్న అంచనాకు నేతలు వచ్చే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా ముఖ్యమంత్రి చేపట్టిన సమీక్ష సమావేశం జిల్లా నేతల్లో గుబులు రేపుతుండటం గమనార్హం.

విద్యుత్ ఛార్జీలపై పోరాటం

◆ 27న పవర్ ఆఫీస్ వద్ద ధర్నా ◆ వామపక్ష పార్టీల నేతలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ప్రజలపై భారాలు మోపేలా పెంపుదల చేసిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని వామపక్ష పార్టీల నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక గణేనాయక్ భవన్‌లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఏసురత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్రూఆప్, సర్దుబాటు, సెస్ ఛార్జీలంటూ వివిధ రకాల పేర్లతో ఎంత వీలైతే అంత పెద్దఎత్తున విద్యుత్ భారాలను ప్రజలపై మోపుతోందన్నారు. ఇప్పటి వరకు రూ.450 కోట్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని తెలిపారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం మాత్రం రూ.450 కోట్లు రాష్ట్ర ప్రజలపై భారాలు మోపిన ఒకేసారి ప్రజలపై పడకుండా కొన్ని నెలలు విరామం ఇచ్చి సర్దుబాటు ఛార్జీల పేరుతో భారాలు మోపి మోసగించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల పేరుతో మీటర్ల వ్యవస్థనే మార్చి అదానీ కంపెనీలకు ఉపయోగపడేలా గృహాలకు, వ్యవసాయానికి కూడా మీటర్లు బిగిస్తూ వేల కోట్లు రూపాయలు కార్పొరేట్ కంపెనీలకు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని దుయ్యబట్టారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగిస్తామని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం చెబుతూనే వ్యవసాయ బోర్లకు మీటర్‌లు బిగించి రాబోయే రోజుల్లో భారాలు మోయడానికి కుట్ర చేస్తోందన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం అంటే రైతుల మెడలకు ఉరితాళ్లు మిగించడమే అన్నారు. ఇటీవలి కాలంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టులతో ప్రజా సమస్యలన్నింటినీ పక్కదారి పట్టించేలా ప్రభుత్వాల తీరు ఉందన్నారు. చంద్రబాబు రూ.371 కోట్లు ప్రజాధనం దుర్వినియోగం చేశారనే ఆయన్ను అరెస్టు చేశారన్నారు. విద్యుత్ భారాల రూపంలో ప్రజలపై రూ.5 వేల కోట్లు భారాలు పడుతుంటే మాత్రం ప్రభుత్వ పెద్దలు మాట్లాడేందుకు నోరురాకపోవడం విచారకరం అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుదలను నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 27న అనంతపురం పాతూరు పవర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గృహాలకు అమర్చే స్మార్ట్ మీటర్‌ల కొనుగోలులో కూడా అత్యధిక ధరలు వెచ్చించి ఆ భారాలు కూడా ప్రజలపై మోపుతోందన్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్‌లు బిగించే కుట్ర చేస్తున్నారని, ఆ మీటర్‌లే ప్రభుత్వ పతనానికి నాందికానున్నాయన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటులో కూడా అధిక ధరలతో మీటర్లు కొనుగోలు చేస్తోందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అనుసరించిన విద్యుత్ సంస్కరణలే ఇప్పుడూ అనుసరిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వానికి కూడా పతనం ప్రారంభమైందన్నారు. ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఐఎంఎల్ నాయకులు చంద్రశేఖర్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఏసురత్నం మాట్లాడుతూ 27న నిర్వహిస్తున్న ధర్నాకు విద్యుత్ వినియోగదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎం.బాలరంగయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.నారాయణస్వామి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న వి.రాంభూపాల్

కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీలు

◆ కలెక్టరేట్ ముట్టడి
◆ సిఐటియు, అంగన్‌వాడీ యూనియన్ నేతలు అరెస్ట్, విడుదల
◆ అరెస్టైన వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

కదం తొక్కిన అంగన్‌వాడీలు..!

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు కదం తొక్కారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ సోమవారం నాడు చలో విజయవాడకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆదివారం సాయంత్రం నుంచే సిఐటియు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంగన్‌వాడీలు జిల్లాలో నిరసనలు చేపట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు కలెక్టరేట్‌ను ముట్టడించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు కలెక్టరేట్ చేరుకుని గేటు మందు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. వీరి ఆందోళనకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, నగర కార్యదర్శి వై.వెంకటనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం.నాగరాజు, తదితరులు మద్దతు తెలిపారు. ధర్నా కార్యక్రమానికి అనుమతి లేదని, కలెక్టరేట్ ప్రాంగణం ఖాళీ చేయాలంటూ పోలీసులు నాయకులపై బెదిరింపులకు దిగారు. సమస్యల పరిష్కారంపై నిరసన తెలుపుతుంటే పోలీసులు ఇలా అడుగడుగునా అడ్డుకోవడం ఏమిటంటూ అంగన్‌వాడీలు నిలదీశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్న పోలీసులు సిఐటియు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి, వాహనాల్లో ఎక్కించారు. తమ నేతలను అరెస్ట్ చేయరాదంటూ అంగన్‌వాడీలు పోలీసు వాహనాలకు అడ్డుగా బైటాయించి నిరసన తెలిపారు. గంటపాటు పోలీసు స్టేషన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారీ ఎత్తున మొహరించి పోలీసులు ముఖ్య నాయకులను అక్కడి నుంచి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులను బలవంతంగా అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

హామీలు అమలు చేయని ముఖ్యమంత్రి
సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు

అంగన్‌వాడీలకు కనీస వేతనం, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని ఇప్పుడు దానిని అమలు చేయమంటే నిర్బంధాలు విధించడం దుర్మార్గమని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు తెలిపారు. కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల ఆందోళనల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కంటే మెరుగైన వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. అంగన్‌వాడీలపై కక్ష సాదింపు చర్యలు, రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చి తీర్పు ఆధారంగా గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలను అణచివేయాలని చూస్తే ప్రజాగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. అరెస్టైన నాయకులను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పరామర్శించారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ అంగన్‌వాడీలకు మద్దతుగా హాజరై పరామర్శించారు. అరెస్టైన వారిలో సిఐటయు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, నగర కార్యదర్శి వెంకటనారాయణ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ, ఎటిఎం.నాగరాజు, ఆజాం వలీ, ఆదినారాయన, రామలింగారెడ్డి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పార్వతి, లక్ష్మిదేవి తదితరులు ఉన్నారు.

మహాధర్నాను జయప్రదం చేద్దాం : కెవిపిఎస్

పోస్టర్లు విడుదల చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

దళితుల హక్కులు, సామాజిక న్యాయం కోరుతూ ఈ నెల 29వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్న "మహాధర్నా" ను జయప్రదం చేద్దామని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సావిత్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.క్రిష్ణమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం గణేనాయక్ భవన్‌లోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో మహాధర్నా గోడపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, వివక్ష కొనసాగుతోందన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మరింత పెరిగాయని తెలిపారు. అందుకే సామాజిక న్యాయం కోరుతూ కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 29వ తేదీన విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుంచి 27వ తేది వరకు జిల్లా జీపు జాతాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, ఆంజనేయులు, జెగ్గిలి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, భాస్కర్, ప్రజానాట్యమండలి కార్యదర్శి పి.శ్రీనివాసులు, సిఐటియు నాయకులు రామాంజనేయులు, ఐద్వా నగర కార్యదర్శి చంద్రిక, రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి ఎం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఫ్యాప్టో నాయకులు

సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేయాల్సిందే

ఓపీఎస్ కోసం పోరాటం
కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టదాయకంగా ఉన్న సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం సాధించడమే లక్ష్యంగా పోరాటం సాగిస్తామని ఫ్యాప్టో నేతలు తెలిపారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. వీరి ధర్నాకు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మద్ధతుగా హాజరై మాట్లాడారు పాత పెన్షన్ విధానం అమలు చేసి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ స్పందన గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్ ఎం.గౌతమిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ ఎస్.సిరాజుద్దీన్, జనరల్ సెక్రటరీ లింగమూర్తి, రాముడు, సిపిఎస్ ఉద్యోగుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న, ఫ్యాప్టో నాయకులు కరణం హరికష్ణ, నరసింహులు, పురుషోత్తం, గోవింద రాజులు, కోటేశ్వరప్ప, ఎన్.రమణా రెడ్డి, శ్రీనివాస రెడ్డి, గోపాల్ రెడ్డి లక్షి నారాయణ, వెంకటనారాయణ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, గోపాల్ రెడ్డి, సూర్యుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజినల్ కార్యదర్శి కె.ప్రభాకర్

సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దాం

దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజినల్ కార్యదర్శి కె.ప్రభాకర్

ప్రజాశక్తి-గుత్తి

భారత రైల్వే రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం రైల్వే ఉద్యోగులు, కార్మికులు ఉద్యమించాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజినల్ కార్యదర్శి కె.ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆర్యే ఫంక్షన్ హాల్‌లో దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో దక్షిణ మధ్య రైల్వేలోని నెంబర్ వన్ ఆర్గనైజేషన్‌గా ఎంప్లాయీస్ సంఘ్ ఉందన్నారు. జాతీయ స్థాయిలో ఎన్ఎఫ్ఐఆర్ ప్రధాన కార్యదర్శిగా మర్రి రాఘవయ్య ఆధ్వర్యంలో ఇటీవల రైల్వే మంత్రులతో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరినట్లు గుర్తు చేశారు. ఆయన రైల్వే కార్మికుల సమస్య ఉందని తెలిస్తే వెంటనే స్పందించి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. రైల్వేలో పాత పెన్షన్ అమలుకు ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు కార్మికులు సిద్ధం కావాలన్నారు. వచ్చే నెలలో గుంతకల్లు రైల్వే డివిజన్ లో ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య సమక్షంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపడుతున్నట్లు చెప్పారు. నిరసన కార్యక్రమానికి ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఢిల్లీ దద్దరిల్లేలా పోరాడాలన్నారు. త్వరలో జరగబోవు సిసిఎస్ ఎన్నికల్లో దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ప్యానెల్‌లోని కార్మికులు గెలిపించి విజయకేతనం ఎగరవేయాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజన్ అధ్యక్షులు బాబు, డివిజనల్ ఉప కార్యదర్శులు డిఎన్.రెడ్డి, మల్లికార్జున, సిడబ్ల్యుసి సభ్యులు కుళ్లాయప్ప, స్థానిక రైల్వే డీజిల్‌షెడ్ బ్రాంచి కార్యదర్శి సుభాష్ బాబు, ఛైర్మన్ సుధాకర్, కోశాధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛత'లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

మేయర్ మహమ్మద్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

స్వచ్ఛత ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మేయర్ మహమ్మద్ వసీం పిలుపునిచ్చారు. స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని 48, 49వ డివిజన్ల పరిధిలో ఇండియన్ స్వచ్ఛత లీగ్-2లో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. పారిశుధ్య సమస్య పరిష్కారం ఒక్క కార్పొరేషన్ వల్ల మాత్రమే సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ మన ఇల్లు అనుకుని వీధిని, పట్టణాన్ని శుభ్రంగా ఉంచుకున్నప్పుడే సాధ్యమవుతుందని సూచించారు. ఇప్పటికే ప్లాస్టిక్ నివారణకు నగర ప్రజలు కొంత వరకూ సహకరిస్తున్నారని, ఇదేస్ఫూర్తితో పారిశుధ్య మెరుగుకు సహకరిస్తే స్వచ్ఛ అనంతగా నగరాన్ని తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసంతిసాహిత్య, కార్పొరేటర్లు శ్రీనివాసులు, మునిశేఖర్, ఇఇ సూర్యనారాయణ, డిఇలు ద్రాక్షాయణి, రాంప్రసాద్‌రెడ్డి, ప్రసన్న లక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురంలో మొక్క నాటి నీరు పోస్తున్న మేయర్ వసీం

రాయదుర్గం : పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని, ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, వైస్ ఛైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కమిషనర్ దివాకర్‌రెడ్డి సూచించారు. 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో భాగంగా గార్బేజ్ ఫ్రీ ఇండియా లక్ష్యంతో రాయదుర్గంను చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడా నికి సోమవారం వారు కౌన్సిలర్లు, మున్సిపల్, సచివాలయ సిబ్బందితో కలిసి పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో చెత్తను తొలగించారు. వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా ఆరోగ్యమైన జీవనం సాగించాలని సూచించారు. పట్టణ ప్రజలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తగా వేరు చేసి ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ వర్కర్‌కు, చెత్త వాహనానికి అందజేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. మంగళవారం(నేడు) ఉదయం 9 గంటలకు స్థానిక బాలగంగాధర తిలక్ స్కూల్‌లో స్వచ్ఛత హి సేవలో భాగంగా తడి, పొడి, ప్రమాదకర చెత్తపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ జగదీష్, సచివాలయ శానిటరీ సెక్రటరీలు, పారిశుధ్య కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

రాయదుర్గంలో ఊడుస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, తదితరులు

ఎస్ఎస్ఎ ఉద్యోగుల సత్యాగ్రహదీక్ష

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో తలపెట్టిన సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా సోమవారం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం వద్ద ఉద్యోగులు దీక్ష చేపట్టారు. వీరికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు రఘురామ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, వరప్రసాద్, నిరంజన్, ప్రేమ్‌కుమార్, అంకాలు, ఆరోగ్య సామి తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, ఔట్‌సోర్సింగ్ కింద పనిచేస్తున్న ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కమ్యూనిటీ మొబైల్ టీచర్స్, కేజీబీవీ టీచర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఎస్ఐ కోఆర్డినేటర్లు, మెసెంజర్లు, పార్ట్ టైం ఉద్యోగులందరికీ పిఆర్‌సి అమలు చేయాలని, ఎంటిఎస్, హెచ్ఆర్ఎ, డిఎ అమలు చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

గుత్తి ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం, సిపిఐ, బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక ఆసుపత్రి ఆవరణలో నాయకులు, కార్యకర్తలు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి బి.రామదాసు మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయన్నారు. పర్మినెంట్ గైనకాలజిస్టును నియమించాలన్నారు. ఆసుపత్రిలో ఈసీజీ, ఎక్సరే, పిపి ఆపరేటర్ సౌకర్యం లేదన్నారు. వెంటనే ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున పోరాటాలు కొనసాగిస్తామన్నారు. అనంతరం డాక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల కార్యదర్శి ఎస్.రేణుక, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్.మున్ని, సిఐటియు నాయకులు మధుసూదన్ రావు, రమేష్, రాజా, షఫీ నరసింహయ్య, అశోక్, మహమ్మద్, ఎఐటియుసి నాయకులు నజీర్, రజాక్, బాషా, బీఎస్పీ నాయకులు బి.వెంకట కొండయ్య, ఎం.రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో డాక్టర్కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

కరువు మండలాలుగా ప్రకటించాలి

సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేత

ప్రజాశక్తి-పుట్లూరు

పుట్లూరును కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మోహన్కుమార్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వర్షాభావంతో రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పులు తెచ్చి పంటలు సాగు చేస్తే కనీసం పెట్టుబడి కూడా రాకపోవడంతో అప్పులు ఎలా కట్టాలో తెలియక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కావున వెంటనే పుట్లూరును కరువు మండలంగా ప్రకటించి సహాయ చర్యలు చేపట్టాలన్నారు. పంట రుణాలు మాఫీ చేయాలని, పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు కనీసం ఎకరాకు రూ.50వేలు, సాగు చేయని రైతులకు ఎకరాకు రూ.30వేలు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధికి ప్రతి కుటుంబానికీ రూ.25వేల ఆర్థికసాయం, ఉపాధి హామీ పథకంలో అదనంగా మరో 100రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతులకు కౌలు రద్దు చేసి నష్టపరిహారం ఇవ్వాలని, పంటల బీమాలో ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకునే ఒప్పందాన్ని రద్దు చేసి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, వ్యవసాయానికి 9 గంటలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం మండల కార్యదర్శి జి.వెంకటచౌదరి, నాయకులు బి.వెంకటశివారెడ్డి, ఎం.చంద్రశేఖర్, వై.కుళ్లాయప్ప, బెస్త అన్నయ్య, చిల్లు రాజు, అమర్, రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సూరి, మండల అధ్యక్షుడు కార్యదర్శి టి.పెద్దయ్య, భాస్కర్రెడ్డి, పృథ్వీ, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు తహశీల్దార్ మోహన్కుమార్కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

గార్లదిన్నె : వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గార్లదిన్నెను కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఈశ్వరాజనీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు మండలంలో 70 శాతం మాత్రమే రైతులు పంటలు సాగు చేశారన్నారు. అవికూడా వర్షాభావంతో ఎండిపోయాయన్నారు. కావున పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా ప్రభుత్వం కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులు, రైతు కూలీలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాముడు, వన్నూరప్ప, ఓబులేసు, రామ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దంత సంరక్షణపై అవగాహన

అనంతపురం : జాతీయ నోటి ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం అనంతపురంలోని జిల్లా త్వరిత చికిత్స కేంద్రంలో జిల్లాలోని దంతవైద్యులకు దంతాల రూట్ కెనాల్పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా డాక్టర్ జి.నారాయణస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ హరిప్రియ రూట్ కెనాల్ ప్రత్యేక దంత వైద్య నిపుణులు అత్యాధునిక రూట్ కెనాల్ చికిత్సపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓరల్ హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్కుమార్, దంత వైద్యులు ముత్యాలమ్మ, చిన్నపిల్లల వైద్యులు శ్రీవిద్య, మెడికల్ ఆఫీసర్ మల్లీశ్వరి, మేనేజర్ రజిత, డిఇఐసి సిబ్బంది పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి భూమిపూజ

గుత్తి : మండలంలోని బేతాపల్లి గ్రామ సమీపంలో పెద్దవంక మీద వంతెన నిర్మాణానికి ఎంపిపి జి.విశాలాక్షి సోమవారం భూమిపూజ చేశారు. ఇటీవల గ్రామంలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వంతెన సమస్యను స్థానికులు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే చొరవ తీసుకుని రూ.40 లక్షలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ జి.గోవర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు బేతల వెంకట రాముడు, మాజీ జెడ్పిటిసి ప్రవీణ్కుమార్యాదవ్, సచివాలయ కన్వీనర్ ఎం.రంగస్వామి, నాయకులు రాజన్న, ఎన్ఎస్.రంగయ్య, వెంకటేశ్వర రెడ్డి, బేడల రమేష్, వి.వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎల్సి జెఇపై 'స్పందన'లో ఫిర్యాదు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండల పరిధిలోని గోవిందవాడ గ్రామానికి చెందిన హెచ్ఎల్సి ఆయకట్టు రైతులు సోమవారం అనంతపురం నగరంలోని కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం హెచ్ఎల్సి జెఇ అల్తాఫ్పై చర్యలు తీసుకోవాలని కోరుతూ 'స్పందన'లో కలెక్టర్ ఎం.గౌతమికి ఫిర్యాదు చేశారు. రైతులు మాట్లాడుతూ జెఇ బలవంతంగా జెసిబితో కల్వర్టును తొలగించి నెల రోజుల నుంచి మూడు గ్రామాల ఆయకట్టుకు సాగునీరు అందించకుండా అడ్డుపడుతున్నారని వాపోయారు. 360 ఎకరాలకు పూర్తిగా సాగు నీరు నిలిపివేశారని మండిపడ్డారు. ఓ వర్గానికి వత్తాసు పలుకుతూ తమకు పంట నీరు అందకుండా అన్యాయం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ విషయంపై కణేకల్లు సెక్షన్ డిఇ మల్లికార్జునకు ఫిర్యాదు చేసిని ఫలితం లేదని ఫిర్యాదు చేశారు. చిన్న, సన్నకారు రైతులకు అన్యాయం చేసి పెద్ద రైతులకు వత్తాసు పలుకుతూ ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్న జెఇపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు హరిజన వన్నూరప్ప, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ గౌతమికి వినతిపత్రం సమర్పిస్తున్న హెచ్ఎల్సి ఆయకట్టు రైతులు

శ్రీరామిరెడ్డి కార్మికుల వేతనాలు చెల్లించాలి

మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ - కలెక్టరేట్ ఎదుట రిలేదీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నీలంకతాపురం శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ డిమాండ్ చేశారు. సోమవారం శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే దీక్షలను మాజీ ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు చేసిన పనికి వేతనాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వేతనాలు రాకపోతే కార్మికులు కుటుంబాలు ఎలా పోషించుకుంటారని ప్రభుత్వం ఆలోచించి వేతనాలు చెల్లించాలన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లించాలన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ కార్మికుల డబ్బులు కాజేసిన కాంట్రాక్టర్ కలాంనాయుడుపై చర్యలు తీసుకుని డబ్బులను రికవరీ చేసి కార్మికులకు చెల్లించాలని కోరారు. అనంతరం గ్రీవెన్స్సెల్లో కలెక్టర్ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి సి.పెద్దన్న, ఎస్యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఏసురత్నం, సిఐటియు శ్రీసత్యసాయి జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీరామ్రెడ్డి కార్మికుల యూనియన్ నాయకులు సోమశేఖర్, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

రక్తదానానికి ముందుకు రావాలి

ఉరవకొండ : ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకొచ్చి ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడాలని మానవతా రక్తదాతల సంస్థ కన్వీనర్ తరిమెల అమర్నాథ్రెడ్డి పిలుపునిచ్చారు. జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మోడల్ జూనియర్ హైస్కూల్, కరిబసప్ప పాఠశాలల్లో రక్తదానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మానవతకు సంకేతమన్నారు. రక్తదానం చేయడం ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతగా తీసుకోవడమే కాకుండా రక్తదాత కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అల్తాఫ్ వెంకట్రాముడు, వైస్ ప్రిన్సిపాల్ అరుణ జ్యోతి, ముష్టూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుమారి, కరిబసప్ప హైస్కూల్ ప్రిన్సిపాల్ వీరన్న, ఉపాధ్యాయుడు నాగమల్లి, ఎర్రిస్వామి బృందం, జై కిసాన్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

పెద్దపప్పూరు : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు హర్షవర్ధన్రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని అత్తిరాలదిన్నె, పెండేకల్లు గ్రామాలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సిఎం జగన్కే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి సిఎం జగన్తోపాటు ఎమ్మెల్యేగా పెద్దారెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు రామ్మూర్తిరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ హాజీవలి, వైసీపీ మండల కన్వీనర్ అమర్నాథ్రెడ్డి, నాయకులు జనార్ధన్రెడ్డి, సూరి, రాంబాబు, రంగేశ్వర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జీవించాలి : ఎస్ఐ

ఆత్మకూరు : ప్రజలు ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంత జీవనం సాగించాలని ఎస్ఐ జనార్ధన్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని బిసి కాలనీలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి సమస్య ఉన్నా కలిసి చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. అయినా పరిష్కారం కాకుంటే తమకు సమాచారం ఇస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అలా కాకుండా గొడవలక దిగి సమస్యలు తెచ్చుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంగన్వాడీల నిర్బంధం సిగ్గుచేటు : ఐఎఫ్టియు

ప్రజాశక్తి-గుంతకల్లు

న్యాయమైన డిమండ్ల పరిష్కారం కోసం ఉద్యమించిన అంగన్వాడీలను ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి నిర్బంధించడం సిగ్గుచేటని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ మండిపడ్డారు. ఈమేరకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో సోమవారం పొట్టి శ్రీరాములు కూడలిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు విజయవాడలో నిర్వహించే మహా ప్రదర్శనకు వెళుతుంగా ఎక్కడికక్కడ రైల్వేస్టేషన్లలో నిర్బంధించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో కూడా ఉద్యమాలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో అంగన్వాడీలు చేపట్టబోయే ఆందోళనలకు ఐఎఫ్టియు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, డివిజన్ కార్యదర్శి చిన్నా, పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు సత్తార్, సభ్యులు జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

మైనారిటీల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ఇటీవల నూతనంగా నియమితులైన విడపనకల్లు మండల ఖాజీ సయ్యద్తాజుద్దీన్ సోమవారం మాజీ ఎమ్మెల్యే విశ్వకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా విశ్వేశ్వరరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విభిన్న మతాలు, సంస్కృతుల ప్రజలు సుఖశాంతులతో జీవించాలన్నదే సిఎం జగన్ లక్ష్యమన్నారు. ముఖ్యంగా ముస్లింల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం నూతన ఖాజీకి నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పుష్పావతి భీమ్రెడ్డి, జడ్పిటిసి హనుమంతు, జెసిఎస్ కన్వీనర్ భరత్రెడ్డి, మండల అధ్యక్షుడు బసన్న, నాయకులు కరణం భీమరెడ్డి, కొట్టాలపల్లి సర్పంచ్ రామాంజనేయులు,వక్ఫ్ బోర్డు జిల్లా డైరెక్టర్ మీరం బాషా,ఉరవకొండ,విడపనకల్లు మండల కో ఆప్షన్ సభ్యులు పామిడి సలీమ్,లతీఫ్, ఉరవకొండ ఎంపిటిసి హెచ్చున్నూరు సాబ్,నూతన ఖాజీ సయ్యద్ తాజుద్దీన్,మత పెద్దలు సయ్యద్ సుల్తాన్ బాషా, సయ్యద్ గరీబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరరెడ్డిని సన్మానిస్తున్న మైనారిటీ నాయకులు

సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నీటితో నింపాలి

విడపనకల్లు మండల కేంద్రంలో ఉన్న తాగునీటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును వేగవంతంగా నీటితో నింపాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు. సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు ఆర్డబ్ల్యుఎస్ జెఇ ధనుంజయతో కలిసి ఎస్ఎస్ ట్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవారంలో నీటిని పంపింగ్ చేయడానికి మోటార్ల కొరత ఉన్న విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తన దృష్టికి తీసుకురాగా ఉన్నతధికారులతో మాట్లాడి మోటార్లను ఇప్పించినట్లు తెలిపారు. ఈ మోటార్ల సాయంతో జిబిసి ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పంపింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి, జడ్పిటిసి హనుమంతు, మండల అధ్యక్షుడు బసన్న, జెసిఎస్ కన్వీనర్ భరత్రెడ్డి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, పెద్దకొట్టలపల్లి సర్పంచి రామాంజనేయులు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సుంకన్న, స్కూల్ కమిటీ ఛైర్మన్ గిరిబాబు, ఉపసర్పంచి ఓబుళమ్మ, హావలిగి రఘురాములు, రాజశేఖర్, మాలాపురం రామాంజనేయులు, కాంట్రాక్టర్ గోపాలకృష్ణ, ఎంపీటీసీ తిమ్మరాజు, కోఆప్షన్ మెంబర్ లతీఫ్, హనుమంతు తదితరులు ఉన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

ఉరవకొండ : ఉరవకొండ మండలం పెన్నహోబిలంలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. 119 రోజులకు రూ.30,14991 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ కె.విజయ్కుమార్ తెలిపారు. ఈ లెక్కింపులో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాణి, వివిధ సేవా కార్యక్రమాల సభ్యులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్కు ఆర్ఇఎఫ్ మద్దతు

అనంతపురం : సిపిఎస్ ఉద్యోగులు చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమానికి రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఆర్ఇఎఫ్) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆర్ఇఎఫ్ రాయలసీమ అధ్యక్షులు నాగభూషణం బాబ్జీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 3లక్షలకు పైగా పని చేసే ఉద్యోగులకు ఓపిఎస్కు బదులుగా జిపిఎస్ను అమలు చేసేందుకు రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలపడం బాధాకరమన్నారు. సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

4వసారి టీటీ రాష్ట్ర ఛాంపియన్గా శ్రీశాన్వి

ప్రజాశక్తి-శింగనమల

విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్కి చెందిన శ్రీశాన్వి వరుసగా నాలుగోసారి అండర్-13 విభాగంలో ప్రథమ స్థానం సాధించి ఛాంపియన్గా నిలిచింది. అలాగే అండర్-15 విభాగంలో రాష్ట్ర ద్వితీయ స్థానం సాధించినట్లు జిఎం రామసుబ్బారెడ్డి తెలిపారు. విజయం సాధించిన శ్రీశాన్విని జిఎంతోపాటు సిఇఒ ప్రతాపరెడ్డి, ఎజిఎం శంకరనారాయణ, ప్రిన్సిపాల్ భాను, అధ్యాపక, అధ్యాపకేతర బృందం సభ్యులు అభినందించారు.

'కాలవ'కు మతిభ్రమించింది : ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం : టిడిపి పొలిట్బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులుకు మతిభ్రమించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణకి పిచ్చి పట్టి ఒక్కోసారి ఒక్కో రకంగా మాట్లాడుతున్న విషయం ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. చంద్రబాబు నాయుడుకు పూర్తిగా మతిభ్రమించిదన్నారు. అందుకే ఆయన ఒక్కోసారి ఒక్కోలా మాట్లాడుతున్నారన్నారు. బ్రిటిష్ వారితో యుద్ధం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, కంప్యూటర్ ,సెల్ ఫోన్, టార్చ్ లైట్ కూడా తానే కనిపెట్టానని గొప్పలు చెప్పుకునే వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఎన్నికలలో పోటీ చేస్తే అమెరికాలో కూడా తెలుగుదేశం పార్టీనే గెలుస్తుంది అని చెప్తాడన్నారు. ఆయన నోటి నుంచి వచ్చే ప్రతి మాట కూడా అవివేకంగానే ఉంటుందన్నారు

మృతిచెందిన కానిస్టేబుల్ భార్యకు ఆర్థికసాయం

బుక్కరాయసముద్రం : ఇటీవల మృతిచెందిన కానిస్టేబుల్ ఉదయ్భాస్కర్ భార్య దీపికకు 14వ బెటాలియన్ కమాండెంట్ గంగాధర్రావు సోమవారం ఆర్థికసాయం చెక్కు అందజేశారు. ఉదయ్కుమార్ మండలంలోని జంతులూరు వద్ద ఉన్న 14వ బెటాలియన్లో పని చేస్తూ మృతిచెందాడు. దీంతో అత్యవసర ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.25వేల చెక్కును మృతుడి భార్యకు అందజేశారు. అలాగే ప్రభుత్వం నుంచి రావాల్సిన సౌకర్యాలతోపాటు కారుణ్య నియామకం కింద దీపికకు ఉద్యోగం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప, ఎఒ నాగభూషణమ్మ, బెటాలియన్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

మృతిచెందిన కానిస్టేబుల్ భార్యకు చెక్కు అందజేస్తున్న 14వ బెటాలియన్ కమాండెంట్ గంగాధర్రావు

అండర్-17 పోటీల్లో బికెఎస్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన అండర్-17 పోటీల్లో విద్యార్థులు సత్తాచాటారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి దాదాపు 450 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు తిప్పయ్య, నరసింహారెడ్డి, శంకర్, గోపాల్రెడ్డి మాట్లాడుతూ అండర్-14, అండర్-17 బాలుర త్రోబాల్లో విజయం సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా యోగాలో భరత్, వంశీకృష్ణనాయక్ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్-17 త్రోబాల్లో శశి, కుమార్, నారాయణస్వామి, శివ, మణికంత, చరణ్, అండర్-14లో రాజశేఖర్, మునీంద్ర, యగ్నేష్ యశ్వంత్, ఆశ్వంత్, విజయ్, మహేష్బాబు, కిరణ్కుమార్ ఆచారి, రఘు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెఇపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నరేందర్రెడ్డి, నరసింహారెడ్డి, ఆంజనేయులు, విజయలక్ష్మి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో అధ్యాపకులు

ఎపి విబిఎస్ జిల్లా కార్యదర్శిగా సతీష్

పుట్లూరు : ఆంధ్రప్రదేశ్ వాల్మీకి, బోయ సంఘం యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన యలమకూరి సతీష్ నియమితులయ్యారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి, బోయ సంఘం కోర్ కమిటీ నుంచి సతీష్కు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా తనను జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు కోర్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

చెరువు కట్టపై కంపచెట్ల తొలగింపు

బుక్కరాయసముద్రం : నగరం సమీపంలోని అనంతసాగర్ చెరువు కట్టపై ఉన్న కంపచెట్లను సోమవారం తొలగించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వేణుగోపాల్రెడ్డి పనులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువు కట్టపై ముళ్ల కంపలు ఎక్కువగా ఉండటంతో ఆలయాలకు వచ్చే భక్తులకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు. ఇందుకోసం కంపచెట్లను తొలగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం క్లస్టర్ సహాయ సంచాలకులు బి.అనురాధ, ఎంపిపి దాసరి సునీత, బుల్లె నారాయణ స్వామి, ఎపిఒ ఎం.పోలేరయ్య, జెఇ ఓంప్రసాద్, సాంకేతిక సహాయకులు కుళ్లాయిస్వామి, క్షేత్ర సహాయకుడు రవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Principal District & Session Judge: :
Anantapuram
E.P.No.199/2023 In AC No.10377/2022
Between
HDFC Bank Ltd ...Petitioner/D.Hr
And
Narayana Reddy Gondla Palli (J.Dr.3) ...Respondent/J.Dr
Notice to J.Dr3
Narayana Reddy Gondla Palli, S/o,Hondlapalli Lakshmi Reddy, H,No-1-11, Talakera Village and Post, Gummagatta Mandal, Anantapuram District.
పై నెంబరు కేసులో జె.డి.ఆర్ అయిన మీ హాజరు నిమిత్తం 05-10-2023వ తేదీ ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
K. Chandra Sekhar Rao
Advocate,
Anantapuram

In the Court of the Principal District & Session Judge: :
Anantapuram
E.P.No.904/2022 In AC No.10357/2018
Between
HDFC Bank Ltd ...Petitioner/D.Hr
And
Pala Linga Reddy (J.Dr) ...Respondent/J.Dr
Notice to J.Dr
Pala Linga Reddy, S/o Pala Gangi Reddy, H.No.1-57, Mallikethy Village, D.Hirehal Mandal, Anantapuram District.
పై నెంబరు కేసులో జె.డి.ఆర్ అయిన మీ హాజరు నిమిత్తం 10-10-2023వ తేదీ ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
K. Chandra Sekhar Rao
Advocate,
Anantapuram

డిగ్రీ కళాశాల ప్రహరీ, సిబ్బంది భర్తీపై మంత్రికి వినతి

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సౌకర్యాల కల్పన, సిబ్బంది పోస్టుల భర్తీ విషయమై రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి విద్యాశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. కాపు సోమవారం అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ రాయదుర్గంలోని డిగ్రీ కళాశాలకు 40 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని, 1200 మందికి పైగా విద్యార్థులు ఉండగా ఎక్కువ భాగం బాలికలు విద్యనభ్యసిస్తున్నారన్నారు. ప్రహరీ లేకపోవడంతో కళాశాల ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. బోధనేతర సిబ్బంది లేకపోవడం వల్ల విద్యార్థులు, యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. నాడు-నేడు కింద కళాశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, బోధనేతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని కాపు అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రికి, స్పీకర్కు విజ్ఞప్తి చేశారు.

కుందుర్పిలోనే 'గురుకుల' భవన నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-కుందుర్పి

కుందుర్పిలోనే ఎంజెపి గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను చేపట్టాని విద్యార్థి సంఘాలు, తెలుగు యువత, టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కుందుర్పిలో ఎఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత, టిడిపి నాయకులు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ కుందుర్పికి మంజూరైన గురుకుల పాఠశాల భవనం అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్య ధోరణి వల్ల ఎనములదొడ్డి గ్రామానికి తరలి వెళ్లడం బాధాక రమన్నారు. మండలంలో ఉన్న అన్ని పార్టీ నాయకులు కుందుర్పిలోనే భవన నిర్మాణం ఏర్పాటు చేసేలా కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ధర్నాలో తెలుగు యువత జిల్లా నాయకుడు రామ్మూర్తినాయుడు, మండల కన్వీనర్ ధనుంజయ, రవి, ఎఐఎస్ఎఫ్ నాయకులు శ్రావణ్, టిఎన్ఎస్ఎఫ్ మహేష్, టిడిపి నాయకులు శ్రీనివాసులు, పెద్ద నరసింహప్ప, సత్యనారాయణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై 'కాలవ' సెల్ఫీ ఛాలెంజ్

ప్రజాశక్తి-రాయదుర్గం

నియోజకవర్గంలో నలుదిక్కులా తాను మంత్రిగా నిర్మించిన రహదారులే ప్రజల అవసరాలు తీరుస్తున్నా యని టిడిపి పొలిట్బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. టిడిపి హయాంలో నిర్మించిన గుండ్లపల్లి -బళ్లారి రహదారిపై సోమవారం ఆయన 24వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. గుంతల మయంగా ఉన్న గుండ్లపల్లి-బళ్లారి రహదారిని తన హయాంలో రూ. 24 కోట్లతో విశాలమైన డబుల్ రోడ్డుగా విస్తరించామ న్నారు. ఉత్తుత్తి మాటలు, అబద్దాలతో కాలయాపన చేయడమే తప్ప, ఇలాంటి రహదారిని ఒక్కటైనా నిర్మించావా అని ఎమ్మెల్యే 'కాపు'ను నిలదీశారు. రాయదుర్గం నుంచి బళ్లారికి వెళ్లే రహదారి కూడా టిడిపి హయాంలో నిర్మించిందేనని గుర్తు చేశారు. రాయదుర్గం, కణేకల్లు, బొమ్మనహాల్, గుమ్మఘట్ట, డి.హీరేహాల్ మండలాల నుంచి రాత్రింబవళ్లు కర్నాటక రిజిస్ట్రేషన్ నంబర్లు కలిగిన లారీలు, టిప్పర్లు వందల సంఖ్యలో ఇసుకను కర్నాటకకు తరలిస్తుండడం జగమెరిగిన సత్యమన్నారు. కాపు కనుసన్నల్లో జరుగుతున్న ఈ అక్రమ దందాకు తాను నిర్మించిన రహదారులు ఉపయోగపడడం బాధాకరమన్నారు.

రహదారిపై 'కాలవ' సెల్ఫీ ఛాలెంజ్

విద్యుదాఘాతంతో రైతు మృతి

మృతిచెందిన కృష్ణారెడ్డి

పెద్దవడుగూరు : మండల కేంద్రానికి చెందిన రైతు బుప్పెల్ల కృష్ణారెడ్డి (64) విద్యుదాఘాతంతో మృతిచెందినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. తన పొలంలో సాగు చేసిన కొర్రపంటను పరిశీలించేందుకు వెళ్లిన కృష్ణారెడ్డి పొలంలో తెగిపడిన విద్యుత్ తీగలను గమణించకపోవడంతో వాటిని తొక్కాడు. దీంతో విద్యుదాఘానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కృష్ణారెడ్డి పొలం నుంచి ఇంటికి రాకపోవడంతో బంధువులు పొలానికి వెళ్లి పరిశీలించగా అప్పటికే విగతజీవిగా పడి ఉండటాన్ని గమణించి బోరున విలపించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కర్నాటక మద్యం స్వాధీనం

అనంతపురం క్రైం : కూడేరు మండలం ఇప్పేరులో దాడులు నిర్వహించి 192 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం జిల్లా సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ఆదేశాల మేరకు సెబ్ ఇంటెలిజెన్స్ ఇన్స్పెక్టర్ నరసానాయుడు సిబ్బందితో కలిసి కూడేరు మండలం ఇప్పేరు గ్రామంలో దాడులు నిర్వహించగా సిరిగౌని రాముడు నుంచి కర్నాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తాడు..

టిడిపి ఆధ్వర్యంలో కొనసాగిన దీక్షలు

అనంతపురం ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అక్రమ కేసులో అరెస్టుయిన చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని టిడిపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ నగరంలోని కమ్మభవన్ వద్ద చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 13వరోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆదినారాయణ, సరిపూటి రమణ, పోలన్న, నటేష్‌చౌదరి, రాజరావు, స్వామిదాస్, శిరోమణి, ఐటీడీపీ నాయకులు గౌస్ బాషా, వడ్డే మురళీ, మంజునాథ్, మధుకుమార్, అంజి, రాజేంద్ర కుమార్, శీననాయక్ తదితరులు పాల్గొన్నారు.

జకీవుల్లా ఆధ్వర్యంలో పాదయాత్ర

చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు జకీవుల్లా ఆధ్వర్యలో నగరంలో పాదయాత్ర నిర్వహించారు. ముందుగా మసీదులు ప్రార్థనలు నిర్వహించారు. పాతూరు మీదుగా నగరంలో పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో చంద్రదండు రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్‌నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కృష్ణకుమార్, రాయల్‌మురళి తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలోని చేపట్టిన రిలే దీక్షలు సోమవారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిపికి వస్తున్న జనాధారణ చూసి ఓర్వలేక ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. ఇందులో భాగంగానే చంద్రబాబును అక్రమంగా జైలులో ఉంచారన్నారు. వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని, లేనిపక్షంలో జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. వీరి దీక్షలకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, మండల కార్యదర్శి రామాంజనేయులు, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కృష్ణమూర్తి, మండల కన్వీనర్ తోట ఓబులేసు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వెంకటేష్, దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి బండి పరుశురాం, పార్లమెంట్ బీసీ సెల్అధికార ప్రతినిధి బండి పరశురాం, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, జిల్లా పార్లమెంట్ బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు బెస్త అమర్నాథ్, పార్లమెంట్ టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు నాగభూషణం, మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్‌గౌస్, పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యదర్శి డేరంగుల శంకరయ్య, ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెండిపోగుల ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం-తాడిపత్రి రహదారిపై రాస్తారోకో

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని అనంతపురం–తాడిపత్రి జాతీయ రహదారిపై నాయనపల్లి క్రాస్ వద్ద టిడిపి నాయకులు నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు రాష్ట్ర ఎంఎస్ రాజును అరెస్టు చేసి శింగనమల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, నాయకులు గోరంట్ల మారుతీనాయుడు, ఆవుల క్రిష్ణయ్య, వెంకటేష్, బ్యాళ్ల నాగేంద్ర, శ్రీనివాసులు, కొయ్యగూర పెద్దన్న, మట్లగొంది పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : కేంద్రం పెద్దలు తక్షణమే కళ్లుతెరిచి ఎపిలో లుప్తమైపోతున్న రాజ్యాంగ ధర్మాలను రక్షించాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో సోమవారం కాలవ మాట్లాడారు. మానసిక స్థితి సరిగాలేని వ్యక్తి ప్రజాప్రతినిధిగా పనికిరాడని రాజ్యాంగం చెబుతోందని, కావున సిఎం జగన్ మానసిక పరిస్థితిపై తక్షణం సమగ్ర వైద్య పరీక్షలు చేయించాలని హితవు పలికారు. లెక్కకు మించి పిచ్చి నిర్ణయాలు తీసుకుంటున్న సిఎం జగన్‌ని 'అన్ సౌండ్ మైండ్' కలిగిన వ్యక్తిగా భావిస్తున్నానని, అతడికి వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రధాని, కేంద్ర హోంమంత్రులను కోరారు. జగన్ నిర్ణయాల వల్ల రాష్ట్రం ఇప్పటికే కోలుకోలేని విధంగా దెబ్బతిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, మండల కన్వీనర్లు హనుమంతరెడ్డి, హనుమంతు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున, గోపాల్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అంజి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి సంపత్‌కుమారి, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, ప్రధాన కార్యదర్శి ఇనాయత్ బాషా, శివ, బసవరాజు, వేణు, ఎస్సీ సెల్ మల్లి, సర్పంచి నాగరాజు, నాయకులు తిప్పేస్వామి, అంజి, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం దీక్షలో పాల్గొన్నా మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు, టిడిపి నాయకులు

కళ్యాణదుర్గం : రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, త్వరలోనే ఆ పాలన అంతమయ్యే రోజులు రాబోతున్నాయని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి పేర్కొన్నారు. పట్టణంలో సోమవారం టిడిపి మండల కన్వీనర్ శివన్న ఆధ్వర్యంలో 'బాబుతో నేను సైతం' కార్యక్రమం చేపట్టారు. ఉన్నం మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, రామ్మోహన్‌చౌదరి, మారుతిచౌదరి, లక్ష్మినారాయణ, ఆవుల తిప్పేస్వామి, ఆర్‌జి శివశంకర్, గాజుల శ్రీరాములు, దండా వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలో టిడిపి నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం నరసానాయుడు మాట్లాడుతూ అబద్ధాల అభివృద్ధితో ముందుకు సాగుతున్న సిఎం జగన్‌కు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అక్రమ కేసులో చంద్రబాబును అరెస్టు చేసినా ఎక్కువ రోజులు జైలులో ఉంచలేరన్నారు. త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు, నాయకులు అశోక్, లక్ష్మీనారాయణ, కేశన్న, బాబయ్య, రెడ్డిపల్లి నాయుడు, రంగారెడ్డి, ఎర్రినాగప్ప, రాఘవనాయుడు, చంద్రబాబు, లక్ష్మినాయుడు, లక్ష్మినారాయణ, తలారి కుళ్లాయప్ప, బోరు నాగర్జున, నాగభూషణ, బొగ్గు నారాయణస్వామి, సుధాకర్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, చంద్ర శేఖర్‌రెడ్డి, రమేష్, కుళ్లాయప్ప, నాగర్జున, ధనుంజయ, గుత్తానాయుడు, కుమార్ నాయుడు, రమణ, భార్గవ్, కేశవరెడ్డి, శివారెడ్డి, నాగరాజు, భక్తవత్సల్, సత్తయ్య, వెంకటేష్, నాగేష్, రామూర్తినాయుడు, రాధాకృష్ణ, నాగేష్, మహేష్, హరీష్, నడిమింటి రాము, గణేష్, వంశీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్పలలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా నాయకులు ఆలం నరసానాయుడు

'పయ్యావుల'పై వాలంటీర్లను రెచ్చగొట్టే ప్రయత్నం: టిడిపి

ప్రజాశక్తి-బెలుగుప్ప

ఎమ్మెల్యే పయ్యావు కేశవ్ అనుచిత వ్యాఖ్యలు చేశాడని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పదేపదే వాలంటీర్లను రెచ్చగొట్టడం విడ్డూరంగా ఉందని టిడిపి నాయకులు దుయ్యబట్టారు. సోమవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి 13 రోజులు అయిందన్నారు. ఒక విజన్ ఉన్న నాయకుడిని అక్రమంగా అరెస్టు చేయడంతో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కింద అనేకమంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి అధిక జీతాలు వచ్చే విధంగా చంద్రబాబు కృషి చేశారని తెలిపారన్నారు. ఈనేపథ్యంలోనే వైసిపి మాదిరి తక్కువ జీతానికి వాలంటీర్లతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని అన్నారన్నారు. దీంతో వాలంటీర్లనే అవమానించాడనం కేశవ్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కేశవ్ ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఆవులెన్న సర్పంచి రామ్మోహన్, నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, జీడిపల్లి నాయుడు, త్రివేదినాయుడు, అప్ప తిప్పేస్వామి, కోనాపురం జయరాములు, నాగభూషణ, ఎర్రిస్వామి, తిప్పేస్వామి, ప్రశాంత్, దేవప్ప, ప్రభాకర్‌నాయక్, తిప్పేస్వామి, ఎర్రిస్వామి, వెంకటేశులు, భాస్కర్, శ్రీరాములు, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

రైతులకు మోటార్లు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

పేద రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం : విశ్వ

ప్రజాశక్తి-ఉరవకొండ

పేద రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం ప్రభుత్వం వైఎస్ఆర్ జలకళ పథకాన్ని తీసుకొచ్చిందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం ఉరవకొండ మండల కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వైఎస్ఆర్ జలకళ లబ్ధిదారులకు ఉచితంగా మోటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ నియోజకవర్గవ్యాప్తంగా 220 మంది అర్హత కలిగిన చిన్న, సన్నకారు రైతులకు ఉచితంగా బోర్లు వేసి మోటార్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రమ్మ, జడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపిపి నరసింహులు, పట్టణ రూరల్ అధ్యక్షులు ఏసీ ఎర్రిస్వామి, ముష్టూరు సుంకన్న, మండల సమన్వయకర్త ఓబన్న, కమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, వజ్రకరూరు సర్పంచి మొనలిసా, ఉరవకొండ ఉప సర్పంచి వన్నప్ప, నాయకులు కమలపాడు వెంకటరెడ్డి, రాకెట్ల అశోక్‌కుమార్, బసవరాజు, ఆసీఫ్, ఉలిగప్ప, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వి.కొత్తకోట విఆర్‌ఒపై చర్యలు తీసుకోవాలి

ఉరవకొండ : అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వి.కొత్తకోట విఆర్‌ఒ హరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కేంగూరి ఎర్రిస్వామి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం విడపనకల్ మండల కేంద్రంలో తహశీల్దార్ ఈరమ్మకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రైతులు కొత్త పాసు పుస్తకం కోసం వెళ్తే ఒక్కో పాస్ పుస్తకానికి రూ.5 నుంచి రూ.20వేల వరకూ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీనితోడు బోరుబావులకు ఇవ్వాల్సిన విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి కూడా లంచాలు అడుగుతున్నట్లు రైతులు వాపోతున్నారన్నారు. ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి సంబంధిత విఆర్‌ఒపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వినతిపత్రం ఇస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకుడు